
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 15 మంగళవారం సంపుటి : 28 సంచిక : 245

# జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి



**- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 14): భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని విద్యాసంస్థలకు మంగళవారం కూడా సెలవు ఇస్తున్నట్లు తెలిపారు. అత్యవసరమైతే తప్ప రాబోయే నాలుగు రోజుల పాటు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారని తెలిపారు.అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల స్పెషల్ ఆఫీసర్లు,హౌ తహసీల్దారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను వివరించి, వాటిని అమలు చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. భారీ వర్షాల దృష్ట్యా మరో నాలుగు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా తీరప్రాంత మండలాల అధికారులు పరిస్థితిని నిశితంగా గమనిస్తూ ఉండాలని ఆమె అన్నారు.

## గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి

మరో వారం రోజుల్లో ప్రసవించే అవకాశం ఉన్న మహిళలను ఆసుపత్రులలో చేర్పించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు.చిన్నారులు,వికలాంగులు, వృద్ధులు, బాలింతలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలను తక్షణమే తుఫాను షెల్టర్ల కేంద్రాలకు, పునరావాస శిబిరాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఆయా కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు రోగులకు అవసరమయ్యే మందులను కూడా అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం పొందుతున్న వారికి అవసరమైన నిత్యావసరాలు అందించేలా తగిన మోతాదులో సరుకులను సమకూర్చి పెట్టుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.

## నేడు కూడా విద్యా సంస్థలకు సెలవు

భారీ వర్షాల దృష్ట్యా మంగళవారం కూడా జిల్లాలోని అన్ని అంగనవాడీలు, పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఏవైనా సంక్షేమ హాస్టళ్ళు ప్రమాదకర స్థితిలో ఉంటే వాటిలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులను తక్షణమే ఇతర హాస్టల్లోకి, సమీపంలోని సురక్షిత భవనాల్లోకి తరలించాలని అధికారులకు ఆమె దిశ నిర్దేశం చేశారు.

## పంట నష్టం నివారించాలి

భారీ వర్షాల వలన పంటలు నీట మునగకుండా చూడాలని, ఈ విషయంలో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయఅధికారులను కలెక్టర్ ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా చూడాలని,హౌ వారి పడవలను కూడా తీరంలో లంగరు వేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలవకుండా మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు తోడేలా చర్యలు తీసుకోవాలనిహౌ కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో ప్రమాదకర స్థితిలో ఉన్న హోర్డింగులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు.

## సిబ్బంది మొత్తం ఫీల్డ్ లోనే.. ..

పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, విద్యుత్తు, రెవెన్యూ, పోలీసు, నీటి పారుదల, వైద్య, గ్రామీణ నీటి సరఫరా శాఖల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సెలవులు రద్దు రద్దు చేయాలని అధికారులను

2లో

# ఈనెల 17 న మంత్రి సత్య కుమార్ జిల్లా కు రాక



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 14): రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఈనెల 17 న జిల్లాకు వస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరసనగండ్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అమరావతి లో మంత్రి సత్య కుమార్ ను కలిసి జిల్లా కు ఆహ్వానించినట్లు తెలిపారు. యర్రగొండపాలెం మండలం కొలుకుల లో విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న దేవాలయ కార్యక్రమంలో పాల్గొంటారని,అనంతరం అక్కడ నుంచి మార్కాపురం మీదుగా కనిగిరి వెళ్తారని శ్రీనివాస్ తెలిపారు.


# పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



కృష్ణంశెట్టి పల్లె పంచాయతీలో రూ. 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన

2లో

# వరద బాధితుల సహాయార్థం రూ. 30.85 లక్షల భారీ విరాళం



సీఎం చంద్రబాబు కు అందజేసిన వై పాలెం ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

2లో

## జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ ఆదేశించారు. ఈ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో నిరంతరం వచ్చే నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లు దెబ్బతిన్నా, కాలువలకు, చెరువులకు ఇతర నీటి వనరులకు గండ్లు పడినా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినా సత్వరమే పరిస్థితి సరిచేసేలా సన్నద్ధమై ఉండాలని తెలిపారు. ప్రమాదకర స్థితిలో ఉన్న వాగులు, కాలువల వైపు ప్రజలు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు పెట్టడంతో పాటు రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల సిబ్బంది అక్కడ గస్తీ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

### వివిధ స్థాయిలలో కంట్రోల్ రూములు

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆయా అధికారులను ఆదేశించారు. ఈ కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బంది అప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు,వాటిని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసిన వివరాలతో ప్రతి గంటకు తనకు నివేదిక పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 14): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మండలంలోని కృష్ణంశెట్టిపల్లె గ్రామ పంచాయతీలో సోమవారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీలోని ఉప్పలపాడు గ్రామంలో రూ. 10 లక్షలు, అక్కలరెడ్డి పల్లె గ్రామంలో రూ.10 లక్షలు, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో రూ. 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా నేడు తొలి అడుగు పడిందని, గ్రామాల్లో ప్రజలకు కావలసిన అన్నీ సదుపాయాలను, మౌలిక వసతులను కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గత వైసిపి పాలనలో జరిగిన నష్టాన్ని అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు.

## వరద బాధితుల సహాయార్థం రూ. 30.85 లక్షల భారీ విరాళం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 14): విజయవాడ వరద బాధితుల సహాయార్థం యర్రగొండపాలెం నియోజకవర్గం తరపున రూ. 30,85,000 ల రూపాయల చెక్కును అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా భారీ విరాళం అందించి వరద బాధితుల పక్షాన అండగా ఉన్నందుకు చంద్రబాబు టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబుకు, విరాళాలు అందించిన వారిని అభినందించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు నారాయణ రెడ్డి, గొట్టం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందుల ను కలిసిన పంచాయతీ రాజ్ సిబ్బంది



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 14) : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని పంచాయతీ రాజ్ సిబ్బంది సోమవారం సాయంత్రం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు సక్రమంగా పని చేయాలని సూచించారు. తర్లుపాడు, మార్కాపురం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేయు జిల్లా పరిషత్ సిబ్బంది ఎమ్మెల్యేని కలిసి పలు విషయాలు ప్రస్తావించారు. ఎమ్మెల్యే కందుల ను కలిసిన వారిలో శ్రీనివాస్, రమణారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, రహమాన్, వలి, బాలు నాయక్, ఝాన్సీ ,రామ సుబ్బారెడ్డి ,ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, అబ్రహం, విడుదల కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వర్షం కురుస్తున్నా... పారిశుద్ధ్యం పనులు పర్యవేక్షించిన అధికారి



అగ్ని న్యూస్, కనిగిరి (అక్టోబర్ 14) జిల్లాలో సోమవారం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కనిగిరిలో వర్షందంచి కొట్టింది, దీంతో కాలువల్లో వర్షపు నీరు నిలిచిపోయి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. విషయం తెలుసుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ జోరు వర్షంలోనూ పారిశుద్ధ్య కార్మికులతో పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడే ఉండి కాలువలు క్లియర్ అయి నీరు పోయాకనే ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. వర్షాన్ని లెక్కచేయకుండా విధి నిర్వహణను నిఖార్సుగా నిర్వహించిన నాయబ్ రసూల్ ని కనిగిరి వాసులు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాచర్ల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 14) : రాచర్ల తహశీల్దార్ గా లోకసాని వెంకటేశ్వర్లు సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో వెంకటేశ్వర్లు అర్ధవీడు డిప్యూటీ తహశీల్దార్ విధులు నిర్వహించారు. బదిలీపై వెంకటేశ్వర్లు రాచర్ల కు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా పరిచయం చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతార్!






అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 14):జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలను గిద్దలూరు లోని ఒక పాఠశాల తుంగలో తొక్కింది. దసరా సెలవులు అనంతరం సోమవారం నుంచి పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి. భారీ వర్షాల దృష్ట్యా అత్యవసర పరిస్థితుల వలన సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు దినం ప్రకటించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కానీ గిద్దలూరు పట్టణంలో అందుకు భిన్నంగా ఆర్.ఆర్ స్కూల్ యాజమాన్యం కలెక్టర్ ఆదేశాలను భేఖాతర్ చేస్తూ పాఠశాల తెరిచి తరగతులు నడుపుతున్నారు. ఈ పాఠశాల యాజమాన్యానికి కలెక్టర్ ఉత్తర్వులు వర్తించవా?గిద్దలూరు లో అసలు విద్యాశాఖ అధికారులు ఉన్నారా? లేరా?అని ప్రజలు చర్చించుకుంటు న్నారు..!!

## మండలంలో రేపు పల్లె పండుగ



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 14) : మండలంలోని రాయవరం, బోడపాడు, పెద్ద నాఇులవరం, కొలభీమునిపాడు గ్రామాలలో మంగళవారం జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొంటారని ఇన్చార్జి ఎంపీడీవో భాగ్యవతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 ఇంటల నుంచి సాయత్రం 6.15 వరకు ఈ కార్యక్రమం ఉంటుంది అని భాఇ్యవతి తెలిపారు. సంబంధిత అధికారులు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె సూచించారు.

## బాలుని గుండె వైద్యానికి చైతన్య జ్యోతి ఫ్రెండ్ సర్కిల్ ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 14): మార్కాపురం కు చెందిన చెన్నయ్య పెయింటింగ్ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అతని కుమారుడు రామ్ చరణ్ కు గుండెలో రంధ్రం పడిందని స్థానిక వైద్యులు తెలుపగా గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స కోసం తీసుకుని వెళ్లారు. అతడు అక్కడ అయ్యే వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని అందించమని కోరగా ఈ విషయం తెలుసుకున్న చైతన్య జ్యోతి ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు తమకు తోచిన విధంగా రు.5,300, బృంద సభ్యులలో అన్నంరాజు మురళీకృష్ణ, ఇ. వంశీ, వి. కోటేశ్వర్లు, షేక్ ఇమ్రాన్, అదనంగాకలిపి మొత్తము రు. 7,500 లను కుమారుని తండ్రి చెన్నయ్య కు ఫొన్ పే ద్వారా ఆర్థిక సహాయము అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెయింటింగ్ వేసుకొనే ఒక కూలి వ్యక్తికి జీవనం చాలా కష్ట సాధ్యమని, అటువంటి తరుణంలో తన కుమారునికి ఇలాంటి ఇబ్బంది కలగడం చాలా దురదృష్టమని, ఇలాంటి వ్యక్తులకి అందరూ తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని, అనాధలను, అర్తులను ఆదుకోవడం ఒక భగవంతుని సేవా కార్యక్రమంగా భావించి స్థానిక స్థానికేతర స్వచ్ఛంద సంస్థలు,విషయం తెలుసుకొన్న ప్రతి ఒక్కరు తమ వంతు సహాయాన్నిఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులకు అందరికీ తండ్రి చెన్నయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తుఫాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 14): నగర పంచాయతీ పరిధిలోని ప్రజల కోసం తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కమిషనర్ వెంకట దాసు సోమవారం తెలిపారు. బంగాళా ఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో తుఫాన్ కారణంగా ప్రజలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 6303368419 నంబర్ ను సంప్రదించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేసినట్టుగా కమీషనర్ వెల్లడించారు.

## అధిక వర్షాలకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**- ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు**

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 14): ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రత్తి, కంది, వరి పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు రైతులకు వివరించారు. వర్షపు నీరు ప్రత్తి పొలంలో నిలబడితే వేరు వ్యవస్థ దెబ్బతింటుందని, పోషకాల లోపం వచ్చి మొక్కలు ఎర్రబడతాయని తెలియజేసారు. కావున వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపాలని తెలిపారు. వర్షం ఆగిన వెంటనే 25 కేజీ ల యూరియా, 15 కేజీ ల పోటాష్ ఎరువులు వేసుకోవాలని, ఎక్కువ నీరు నిల్చొని ఉన్నచోట వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉందని, దానికి నివారణగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి వేర్లు తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలని తెలియజేసారు. అలానే భూమిలో ఎక్కువ తేమ ఉండటం వలన పోషకాలు తీసుకోలేవని, దాని నివారణకు 19.19.19 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.



## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

- 21 వరకు దరఖాస్తులకు అవకాశం
- అర్హులైన ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
- సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణ కుమారి

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 14): రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ పరీక్షకు ఉచిత బోధన, భోజన, వసతి సౌకర్యాలతో మూడు నెలలపాటు అభ్యర్థులు శిక్షణ పొందుటకు ఆన్లైన్ లో దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణ కుమారి తెలిపారు. జ్ఞాన భూమి పోర్టల్ వెబ్సైట్ ద్వారా అక్టోబర్ 11 నుండి 21వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఎస్ జి టీ లకు ఇంటర్మీడియట్ తో పాటు డైట్ సెట్, టెట్, స్కూల్ అసిస్టెంట్స్ కు డిగ్రీ, బి ఈ డి, టెట్ కలిగి ఉండాలని , అంతే కాక అభ్యర్థులకు వార్షిక ఆదాయం 2.50 లక్షల లోపు ఉన్న వారు అర్హులని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలని సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణకుమారి తెలిపారు.

## పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ గా జి.ఆర్.రాధిక




అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 14): సాధారణ బదిలీలలో భాగంగా ఒంగోలు పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ గా జి.ఆర్.రాధిక సోమవారం ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ గా పనిచేసి ప్రజల మన్ననలను పొందారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# నేడు మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 14): రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 14 నుంచి 20 వ తేది వరకు పల్లె పండుగ,పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పెద్దారవీడు మండలంలోని దేవరాజు గట్టు, ఎస్ కొత్తపల్లి, పెద్దారవీడు,బీ చెర్లోపల్లె, వైడిపాడు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల తెదేపా కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటున్నారని, కావున మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.




# మునిసిపల్ డీఈ సుభానీ బదిలీ



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 14): మార్కాపురం మున్సిపల్ డీఈ సుభాని బదిలీ అయ్యారు. మార్కాపురం మున్సిపాలిటీలో గత 14 ఏళ్లుగా విధులు నిర్వర్తించిన సుభానీ ని, మాచర్ల కు బదిలీ చేశారు. సౌమ్యుడైన అధికారిగా సుభానీ గుర్తింపు పొందారు
.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
15 మంగళవారం , అక్టోబర్ 2024

## గుండ్లకమ్మ ప్రవాహాన్ని పరిశీలించిన అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం( అక్టోబర్ 14): మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ వై భాగ్యవతి ఆదేశాల మేరకు పెద నాగులవరం వద్ద గుండ్లకమ్మ వంతెనను పంచాయతీ కార్యదర్శి జి రేవతి,విఆర్ఓ కళ్యాణి లు సోమవారం సాయంత్రం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాను ప్రభావం ఉన్న గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు.వాగులు ఉన్న ప్రాంతాలలో ప్రతిక్షణం పరిశీలించాలని, ప్రజల సంరక్షణ బాధ్యత గ్రామ సంరక్షణ బాధ్యతలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## బాల త్రిపుర సుందరి దేవి ని దర్శించుకున్న కన్నా లక్ష్మీనారాయణ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం (అక్టోబర్ 14):త్రిపురాంతకం లోని శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ని గుంటూరు జిల్లా సత్తెనపల్లి ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు కన్నాలక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు ప్రసాద్ శర్మ వేద ఆశీస్సులు అందించారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీమత్ బాల త్రిపురసుందరీ దేవి అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవనీయులు సత్తనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు. మరియు కుటుంబ సభ్యులు



అగ్ని న్యూస్ The Power Of Truth

15 మంగళవారం , అక్టోబర్ 2024

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే






అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 14) : గిద్దలూరు లోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవల పై రోగులను, వైద్యులను ఆరా తీశారు. ఇటీవల నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణాలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పరిశీలించి నిర్మాణాల పై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 50 పడకలు ఉన్న గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలగా అప్గ్రేడ్ చేశామని అన్నారు. కానీ గత ప్రభుత్వం హయాంలో వంద పడకలు కావలసిన ప్రభుత్వ ఆసుపత్రిని కనీసం 50పడకలగా కూడా ఉండనివ్వకుండా 40 పడకలగా మార్చడం పై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఎక్సరే సదుపాయం లేకపోవడం ల్యాబ్ లేకపోవడం ఓపి  విషయం నిరాశజనకంగా ఉందన్నారు. ఆసుపత్రిలో 100 పడకల సామర్థ్యం ఉన్న అందుకు తగ్గ మెటీరియల్ ఇవ్వలేదన్నారు. అధికారులతో ఆసుపత్రి సందర్శించగా వర్షం పడితే వర్షపు నీరు లీకేజ్ లీకేజ్ అవుతుందని ఆసుపత్రికి వస్తున్న డెలివరీ కేసులు ఇక్కడే ప్రసవం చేయడం కానీ జనరల్ సర్జన్, ఐ డాక్టర్ వీళ్ళందరితో నేను మాట్లాడడం జరిగిందని వెనకబడ్డ ఈ ప్రాంతంలో ప్రజలకు సరైన వైద్యం అందేలా చూడాలన్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా చూడాలనుకున్న కలను అందరం కలిసి నెరవేరుద్దామని అన్నారు. ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అవసరమైతే తన సొంత నిధులను ఖర్చు చేస్తానని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్బంగా హాస్పిటల్ నూతన సూపరీటెండెంట్ గా నియమితులైన డా. ఆదాంని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.. ఈ తనిఖీలలో మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు



అగ్ని న్యూస్, ఒంగోలు( అక్టోబర్ 14): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా 38 మండలాల్లో సోమవారం భారీ వర్షం నమోదయింది. ఒంగోలు జరుగుమల్లి, కొండేపి నాగులుప్పలపాడు,టంగుటూరు సింగరాయకొండ మండలాలలో కొన్నిచోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను కలెక్టర్, జెసి, డిపిఓ, ఒంగోలు ఆర్డీవో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కేంద్రం ఒంగోలులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు రెవిన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. జిల్లా కేంద్రం ఒంగోలు తో పాటు రెవిన్యూ డివిజన్లలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మీడియా వాచ్ రూంలను ఏర్పాటు చేశారు తీర ప్రాంత మండలాలైన ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, సింగరాయకొండ తదితర మండలాల్లో ప్రత్యేక అధికారులను సైతం నియమించారు మంగళవారం కూడా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. పలు ప్రాంతాలలో వర్షపు నీరు రోడ్లపై, పల్లపు ప్రదేశాలలో నిలిచిపోయింది.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)